RK అగ్నిన్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 30 ఆదివారం సంపుటి : 29 సంచిక : 75


2 లో

## ఘనంగా టీడీపీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

# ఆ ...ఎక్సైజ్ అధికారి రూటే సపరేటు... !



- వైన్స్ ల వద్ద సిట్టింగ్ కు ప్రత్యేక అనుమతులు...!!
- ప్రతి రెస్టారెంట్ కు నెలవారి మామూలు...!!
- మొక్కుబడిగా బాధ్యతలు...!!
- మామూలు ఇవ్వకుంటే దాడులు చేస్తాం.. ఇది ఆ అధికారుల పనితీరు...!!

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (మార్చి 29): ఎర్రగొండపాలెం ఎక్సైజ్ శాఖ అధికారుల పనితీరు పలు విమర్శలకు తావిస్తుంది.. రాష్ట్రంలో ఎక్కడ, ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతి వైన్ షాపులో సిట్టింగుకు అనుమతులు ఇచ్చిన ఘనత ఎర్రగొండపాలెం ఎక్సైజ్ అధికారులకు మాత్రమే దక్కుతుంది.. అందుకు తగినట్లుగానే సంబంధిత వైన్స్ యాజమాన్యం నెలవారి మామూలు అధికారులకు ఇస్తున్నారని సమాచారం. కళ్ళ ఎదుట సిట్టింగ్ ఏర్పాటు జరిగిన స్థానిక ఎక్సైజ్ అధికారులు తమ కళ్ళకు కనపడని రీతిలో బాధ్యతలు నిర్వహిస్తున్నారు, అంటే ముడుపులు పుచ్చుకున్నట్లే కదా అని మండల ప్రజానీకం అంటున్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని త్రిపురాంతకం రోడ్డులో రెండు వైన్స్ పుల్లలచెరువు రోడ్డులో ఒకటి నడుస్తున్నాయి. ప్రతి వైన్ షాప్ రేకుల షెడ్లులో సిమెంట్ బల్లాలు వేసి మరి యాజమాన్యం తమ వ్యాపారాలను నిర్వహిస్తున్నారు.మరో గొప్ప విషయం ఏమిటంటే ఆయా షాపుల వద్ద 24 గంటలు మద్యం అమ్మకాలు యదేచ్చగా జరుగుతుంటాయి అందుకు సంబంధిత ఎక్సైజ్ అధికారులకు నెలవారి మామూలు మధ్య మధ్యలో ముడుపులను అందిస్తున్నారని వార్తలు వినపడుతున్నాయి. సంబంధిత అధికారులు ముడుపులు పుచ్చుకున్న కొంటే ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా ఎందుకు బాధ్యతలు నిర్వహిస్తారని ప్రజలు అంటున్నారు. మరి ముఖ్యంగాసర్కిల్ పరిధిలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుస్తున్న మాట మాత్రం వాస్తవం. ఆయా దుకాణాల నుండి నిత్యం బెల్ట్ షాపులకు మద్యం సరఫరా జరుగుతూనే ఉంది. బెల్ట్ షాపులకు సైతం మరొక రేటు సంబంధిత అధికారులు నిర్ణయించి ఉన్నారని సమాచారం.

ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం బెల్టు షాపులను నియంత్రించాలని బెల్టు షాపులు ఏర్పాటు జరిగితే అటువంటి వ్యాపారుల పై కఠిన చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు చేపడతామని హెచ్చరికలు జారీ చేసిన సంబంధిత దస్త్రం మాత్రం పాపం ఎర్రగొండపాలెం ఎక్సైజ్ అధికారులకు చేరలేదు. ముఖ్యంగా ఎక్సైజ్ అధికారుల పనితీరు వలన విచ్చలవిడిగా వీధికొక రెస్టారెంట్ వెలిసింది. ప్రతి రెస్టారెంట్లో అదనంగా బాటిల్ పై 50 రూపాయలు వసూలు చేస్తూ నెలవారీగా 5 నుండి 10 వేల వరకు సంబంధిత అధికారులకు అందజేస్తున్నామని అందుకే తమ రెస్టారెంట్లు సైతం నడుస్తున్నాయి అంటే అది కేవలం ఎక్సైజ్ అధికారుల పుణ్యమే అంటూ స్థానిక రెస్టారెంట్ యాజమాన్యం తెలియజేస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పత్రికలలో వార్తలు వస్తున్న నేపథ్యంలో మొక్కుబడిగా నాటు సారా పట్టుకుంటున్నామంటూ ప్రకటనలు చేయడం పత్రికలకు ఫోజులు ఇవ్వడం తప్ప ఎక్సైజ్ కార్యాలయానికి పక్కనే ఉంటున్న వైన్స్ ల మధ్య జరుగుతున్న విషయం మాత్రం పాపం స్థానిక ఎక్సైజ్ అధికారుల కళ్ళకు కనిపించడం లేదు... ఇటువంటి అధికారుల పనితీరు వలన రాష్ట్ర ప్రభుత్వానికి సైతం చెడ్డ పేరు తెచ్చే విధంగా అధికారుల పనితీరు ఉందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులైన స్పందించి మండలంలో జరుగుతున్న బెల్ట్ షాపులు వైన్సుల మధ్య జరుగుతున్న అక్రమాలపై అధికారులు చేపట్టాలని లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ప్రజలు అంటున్నారు. మరి అధికారులు చర్యలు తీసుకుంటారా లేక ముడుపుల మత్తులో మునిగి తేలుతారా వేచి చూడాలి మరి..!

## ఇలాగైతే ఎలా..... ?

- ఎవరికి వారే యమునా తీరే..!
- రెండు వర్గాలుగా ఆవిర్భావ దినోత్సవం..!
- మండలంలో పార్టీ నాశనమే అంటున్న తెలుగు తమ్ముళ్లు...!!


2 లో

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 29): రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నియోజకవర్గంలోని అధికార పార్టీ కార్యక్రమాలను ఎవరికి వారే యమునా రీతిలో నిర్వహిస్తున్నారు...ఇప్పటికే ఎర్రగొండపాలెం నియోజకవర్గము అంటేనే వైఎస్ఆర్సిపి పార్టీకి

## బడుగు బలహీన వర్గాల కోసమే
## తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది


- ఎమ్మెల్యే ముత్తుముల
2 లో

అగ్ని న్యూస్, గిద్దలూరు (మార్చి 29): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని అన్న క్యాంటీన్ వద్ద తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శని వారం ఘనంగా నిర్వహించడం జరిగింది.

# ఇలాగైతే ఎలా..... ?

మొదటి పేజి తరువాయి

అనుకూలంగా మారి ఉందన్న వార్తలను నిజం చేయడానికి అధికార పార్టీలోని వర్గాలు అది నిజం చేయడానికి మాత్రమే ప్రయత్నిస్తున్నాయి. పట్టణంలో శనివారం అధికార తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమాన్ని డాక్టర్ మన్నే వర్గం, ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు వర్గాలు వేరువేరుగా కార్యక్రమాలు నిర్వహించారు. ఇప్పటికే నియోజకవర్గంలో కొందరి పనితీరు వలన పార్టీ భ్రష్టు పట్టిన మాట మాత్రం వాస్తవం... దశాబ్దాల పాటు పార్టీని అంటి పెట్టుకొనిఉన్న నాయకులను కార్యకర్తలను కాదని వారిని విస్మరిస్తూ కేవలం ఒక కోటరీ ని ఏర్పాటు చేసుకొని సీనియర్ నాయకులను పక్కన పెట్టారని ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో ఉన్న భాజపా జనసేన నాయకులతో పాటు తమను సైతం ఇంచార్జ్ విస్మరించారని ఒక వర్గం ఆరోపిస్తుంది. అందుకు తగినట్లుగానే కేవలం కొందరిని మాత్రమే పక్కన పెట్టుకొని 11 మందితో రాజకీయం చేస్తూ నియోజకవర్గంలో పార్టీపై పట్టు కోల్పోయారని వారు అంటున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని కొన్ని మండలాల నుండి నియోజకవర్గంలో జరుగుతున్న స్థితిగతులను అధిష్టానానికి విన్నవించిన వారు వేచి చూస్తున్నట్లు అంటున్నారు. యర్రగొండపాలెం చరిత్రలో ఏ నాడు గ్రూపులు ఏర్పాటు జరగలేదనికేవలం ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి మాత్రమే నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయని ఒక వర్గం అంటుంటే ఇంచార్జి వర్గం మాత్రం అందర్నీ కలుపుకోవాలని తమ ప్రయత్నాలు చేస్తున్నామని కానీ వారు మాత్రం తమతో సంబంధం లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ వర్గం అంటున్నారు. మొత్తం మీద ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెదేపా లో ముసలం పుట్టిన మాట మాత్రం వాస్తవం. అందరూ కలిసికట్టుగా పనిచేస్తుంటే గత రెండు రోజులు క్రితం జరిగిన ఎన్నికలలో అధికార పార్టీ అధికారం చేపట్టిన సమయంలో మూడు ప్రాంతాలలో గెలుపొందే అవకాశం నెలకొని ఉండేది. కానీ ఎవరికి వారే అన్న రీతిలో ఇన్చార్జి ఒంటెద్దు పోకడతో ప్రవర్తిస్తున్నారని ఒక వర్గం మరొక వర్గం తమకు సహకరించడం లేదని మరోవర్గం నియోజకవర్గంలో రాజకీయ కార్యక్రమాలు చేపడితే భవిష్యత్తులో ఇబ్బందులు పడేది పార్టీ మాత్రమే. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి ఇదే పద్ధతి కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీకి భంగ పాటు తప్పదని తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... మరి అధిష్టానం వారి మధ్య సయోధ్య చేకూరుస్తారా లేక వదిలేస్తారా వేచి చూడాలి.

## బడుగు బలహీన వర్గాల కోసమే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతి బాపూలే వంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని 1982లో ఇదే రోజున తెలుగుదేశం పార్టీని కీ. శే. నందమూరి తారక రామారావు స్థాపించారని, రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని, ప్రజలకు సేవ చేయడం అంటూ దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన నేర్పారని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలి పోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లాలి అంటూ.. ఇటు పార్టీలోనూ, అటు పాలనలోనూ పదవులు ఇచ్చారని ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా, బీసీలకు సముచిత స్థానం కల్పిస్తుందని నిన్నటి రోజు గిద్దలూరు మార్కెట్‌యార్డ్ చైర్మన్ పదవీ బీసీలకు కేటాయించటమే అందుకు నిదర్శనమన్నారు.. తెలుగు ప్రజల సేవలో నిమగ్నమైన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇక ముందు కూడా ఇదే అంకితభావంతో తెలుగు ప్రజల బంగారు భవిష్యత్తు కోసం కృషి చేస్తుందని, కులమతాలకు అతీతంగాతెలుగు ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జడ్పీటీసీ బుడతా మధుసూదన్ యాదవ్, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య యాదవ్, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, పట్టణ నాయకులు,కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,ఒంగోలు (మార్చి 29): నగరంలోని పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్? లో శనివారం టీడీపీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం

చారు.ముఖ్య అతిథి గా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి హాజరయ్యారు. టీడీపీ జెండా ఎగురవేసిన అనంతరం ఎన్టీఆర్ దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు నాయకులు, కార్యకర్తలతో కలిసి మాగుంట నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## చాటు మాటుగా ఉపాధి హామీ లో సామాజిక తనిఖీలు

### - క్షేత్రస్థాయి సిబ్బంది తో లాలూచీ పడి నామమాత్రంగా సామాజిక తనిఖీ
### - తర్లుపాడు గ్రామసభ లో డి ఆర్ పి ని నిలదీసిన ప్రజలు

అగ్ని న్యూస్,తర్లుపాడు (మార్చి 29): గ్రామీణ ప్రాంతాల్లో కూలీలు వలస బాట పట్టకుండా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం -2005 ను అమలు చేస్తూ వలసలను అరికట్టాలని వంద రోజుల పని కల్పిస్తోంది పనుల అమలులో వాస్తవాలను వెలుగులోకి తీసుకొచ్చేందుకు అధికారులు సామాజిక తనిఖీలు నిర్వహిస్తారు. ఆ పనుల్లో అవినీతి జరిగిందా లేదా అని నిర్ధారిస్తారు. కానీ తర్లుపాడు మండలంలో మాత్రం అధికారులు గుట్టు చప్పుడు కాకుండా ఎవరికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా సామాజిక తనిఖీలు నిర్వహించడం పై ఎన్నో అనుమానాలు ముసురు కుంటున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తర్లుపాడు మండలంలో జరిగిన పనుల పరిశీలనకు సంబంధించి 15 రోజుల క్రితం తనిఖీ బృందం మండలానికి వచ్చారు. అప్పటి నుంచి గ్రామాల్లో తిరిగి డిఆర్పీలు చేసిన పనులను సర్వే చేశారు.కానీ ఎవరికి సమాచారం అందించకుండా తనిఖీ నిర్వహించారు. చివరగా శనివారం మండల కేంద్రమైన తర్లుపాడు లో సోషల్ ఆడిట్ పై గ్రామస్తులకు సమాచారం అందించకుండా గ్రామ సభ నిర్వహించి,గుట్టుచప్పుడు కాకుండా ముగించేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న కొందరు టిడిపి నాయకులు, జనసేన నాయకులు, గ్రామస్తులు అక్కడికి చేరుకొని, ప్రజలకు సమాచారం అందించకుండా గ్రామ సభలు ఎలా నిర్వహిస్తారంటూ ప్రశ్నించారు. దీంతో క్షేత్రస్థాయి లో సిబ్బందితో లాలూచీ పడి ఆడిట్ బృందం అవకతవకలకు పాల్పడుతున్నట్లు ముడుపులు తీసుకుని తప్పుడు నివేదికలు సమర్పించేందుకే ఎవరికి సమాచారం ఇవ్వకుండా సామాజిక తనిఖీలు చేపడుతున్నట్లు ప్రజలు ఆరోపించారు. ఉపాధి హామీ పథకంలో అవినీతిని వెలికితీసేందుకే సామాజిక తనిఖీలు నిర్వహిస్తారు. కానీ తర్లుపాడు మండలంలో మాత్రం, అవినీతిని కప్పిపుచ్చేందుకే...సామాజిక తనిఖీలు గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. 15 రోజుల నుంచి మండలంలోని గ్రామాలలో సోషల్ ఆడిట్ బృందం తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ, అధికారులు ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, పాత్రికేయులకు సైతం సమాచారం అందించలేదు. ప్రజలు ఫిర్యాదుల మేరకు తనిఖీ నిర్వహించవలసిన బృందం,ఎక్కడో ఒకచోట ప్రజలు లేకుండానే గ్రామ సభలు నిర్వహించి మమ అనిపించారు.ఉన్నతాధికారులకు తప్పుడు నివేదిక సమర్పించేందుకు సిద్ధమయ్యారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజల ఫిర్యాదులతో, గ్రామాల్లో దండోరా వేసి గ్రామ సభలు నిర్వహించి, సమగ్ర తనిఖీ నిర్వహిస్తే లక్షల్లో అవినీతి తేటతెల్లమవుతుందని వారంటున్నారు. గతంలో మండల అధికారుల అండదండలతో ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు చేస్తూ సాఫీగా అవినీతి కొనసాగించారు కొందరు సిబ్బంది. ఎండలో మట్టి పని చేసిన వారి రిజిస్టర్ లోని దినములను ఏ మారుస్తూ ఉపాధి హామీ కూలీల పొట్ట కొట్టారు. భూగర్భ జలాల పెరుగుదలకు కొండ దిగువ భాగాన చేపట్టవలసిన ట్రెంచ్ వర్కులు, కొండకు అత్యంత సమీపంలో, సమాంతరపు నేలల్లో, గతంలో చేసిన పనులనే మళ్లీ తనిఖీల్లో చూపిస్తూ లక్షల్లో నిధులు దుర్వినియోగం చేస్తున్నారు. పలు గ్రామాల్లోచేపట్టిన డక్ ఔట్ ప్లాంట్లు, చెక్ డ్యాముల నిర్మాణాలలో కూలీలు చేసిన పనుల కంటే ఎక్కువగా కొలతలు చూపించి, వేతనాల రూపంలో అధికంగా చెల్లించి, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారు. కొలతలు తేడాలే కాకుండా, పంచాయతీలలోని పలు గ్రామాల్లో కూలి మస్టర్లలో సంతకాలు, వేలిముద్రలు లేకుండానే వేతనాలు చెల్లించినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ మండలంలో చేసిన హార్వెస్టింగ్ పనులు కూడా, చేసిన పనులు కంటే ఎక్కువ కొలతలు వేసి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసినట్లు, ఉద్యాన పంటలకు సంబంధించి ఉపాధి హామీలు కట్ చేసిన నిధుల్లోనూ అక్రమాలు జరిగాయని, వారి వద్ద నుంచి ఉపాధి హామీ సిబ్బంది బిల్లులు వేసేందుకు వేలల్లో ముడుపులు తీసుకున్నట్లు వినికిడి. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే రికార్డుల్లో ఉన్న మొక్కలకు సుమారు 70 శాతం కనిపించవని ఆయా గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు.ఇన్ని అవకతవకలపై గ్రామాల్లో ప్రజలు విమర్శిస్తుంటే, గుట్టుచప్పుడు కాకుండా సామాజిక తనిఖీలు ఎలా నిర్వహిస్తారు అంటూ పెదవేరుస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తనిఖీల ప్రధాన ఉద్దేశం నీరు గారి పోకుండా కాపాడాలని, సమగ్ర తనిఖీలు నిర్వహించి అవినీతి అధికారులకు కొరడా ఝులిపించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## శివపురంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ..!



- గడ్డి,విద్యుత్ పరికరాలు దగ్ధం
- 2 లక్షలు ఆస్తి నష్టం
- ప్రభుత్వమే ఆదుకోవాలి బాధితుల వేడుకోలు

అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి 29): మండలం లోని దేవరాజు గట్టు పంచాయతీ శివపురం గ్రామానికి 15 ఎకరాలలో శనివారం మధ్యాహ్నం కరెంట్ షార్టేజ్ తోనిల్వ ఉంచిన ఎండు గడ్డి, విద్యుత్ మోటార్, వైర్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. మాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆపడానికి విశ్వ ప్రయత్నం చేశారు. కానీ ఎండలు తీవ్రంగా ఉండడంతో ఎండు గడ్డి విద్యుత్ పరికరాలు కాలి బూడిద అయ్యాయి. ఈ ఘటనతో గ్రామానికి చెందిన పలువురు రైతులు నష్టపోయారు. సుమారు రెండు లక్షలు నష్టం వాటిల్లినట్టు స్థానికులు చెబుతున్నారు. గిట్టుబాటు ధర లేక మొదలే రైతులు నష్టాల్లో ఉన్న నేపథ్యంలో ఈ ఘటన జరగడంతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా బాధిత రైతుల పరిస్థితి అయింది. నష్టపోయిన రైతులను ప్రభుత్వం పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

## తమ్మడపల్లిలో తెదేపా జెండా ఆవిష్కరణ




అగ్నిన్యూస్,పెద్దారవీడు(మార్చి29): తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని తంగిరాలపల్లి పంచాయతీ తమ్మడపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు నక్కా శ్రీను, పిన్నిక చిన్న పుట్టయ్య, కుర్రా శ్రీను, తోకల రాజయ్య, నక్కా కోటయ్య, నాగం పిచ్చయ్య, గుమ్మా సుబ్బయ్య, కుర్రా వెంకటేశ్వర్లు కుర్రా చంటి పిన్నిక కొండలు, పోటు శ్రీను, గుమ్మా నారాయణ, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :**



## నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే తాటిపర్తి

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (మార్చి 29): పులుపు, చేదు, తీపి సమ్మేళనం ఉగాది అని నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉగాది పర్వదినాన్ని తెలుగు సంవత్సరాదిని జరుపుకోవాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆకాంక్షించారు. నేడు ఉగాది పర్వదినం సందర్భంగా ముందస్తు గా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఉగాది శుభాకాంక్షలు అందజేశారు. గత సంవత్సరం ఉగాది సమయంలో సంతోషంగా రాష్ట్ర ప్రజలంతా పర్వదినాన్ని జరుపుకున్నారని నాటి సమయంలో ప్రతి ఒక్కరికి పకృతి సైతం అనుకూలించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్రంలో కొంచెం ఇబ్బందికర పరిస్థితులు ఉన్న మాట వాస్తవమని ఈపాటికి రాష్ట్ర ప్రజలకు విధితమై ఉందన్నారు.. కానీ భవిష్యత్తు మనదేనని రాష్ట్ర ప్రజలంతా సుపరిపాలన కోసం ఎదురు చూద్దామని ఆయన అన్నారు.ప్రజలు సైతం ప్రజల మేలు కోరే ప్రభుత్వానికి ఆశీర్వదిద్దామని ఆదిత్య ఉగాది పర్వదినము సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిద్దామని ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా 43 వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి 29): మండలం లోని తంగిరాలపల్లి గ్రామంలో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. తంగిరాల పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు తరలివచ్చి తెలుగుదేశం పార్టీ జెండాను ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు,మాజీ సర్పంచి లింగాల అబ్రహం చేతులమీదుగా ఆవిష్కరించారు. కేక్ కట్ చేయించి 43 సంవత్సరాల నుండి పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు కాటిపోగు నాగభూషణం శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగాల అబ్రహం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు భాగంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో 100 కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేయించిన ఘనత ఒక్క గూడూరి ఎరిక్షన్ బాబు కే దక్కుతుంది. ఇటీవల కాలంలో తంగిరాల పల్లి పంచాయతీలో 80 లక్షల నిధులతో సీసీ రోడ్లను వేయించిన ఘనత ఒక్క ఎరిక్షన్ బాబు కి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తోకల ఎల్లయ్య, జిల్లా ఐటీడీపీ అధ్యక్షులు లక్క శ్రీను, మాజీ ఎంపీటీసీ లింగాల మార్తమ్మ, టిడిపి నాయకులు లింగాల నాగలక్ష్మయ్య, లింగాల వినోద్, లింగాల చిన్న కాశయ్య, లింగాల మార్ కొండయ్య, లింగాల యోనా, కాటిపోగు శేఖర్, జెడ్డా సుందరావు,లింగాల ఆశీర్వాదం, లింగాల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth



# బంగారు బాల్యం... భేష్ !!



జిల్లాలో అమలవుతున్న ప్రత్యేక కార్యక్రమానికి ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు ప్రదానం నిర్వాహకుల చేతుల మీదగా అందుకున్న జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

అగ్నిన్యూస్,ఒంగోలు(మార్చి29):గ్రామాల్లోనూ... మండలాల్లోనూ... డివిజన్లలోనూ.. జిల్లా కేంద్రంలోనూ... మొత్తంగా... జిల్లావ్యాప్తంగా... గత 7 నెలలుగా వినిపిస్తున్న పేరు బంగారు బాల్యం.ప్రకాశం జిల్లాలో అమలవుతున్న ఈ కార్యక్రమం డిసెంబరులో సి.ఎం నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్సులోనూ ప్రతిధ్వనించింది. ముఖ్యమంత్రి సైతం మెచ్చుకున్నారు. ఇప్పుడు ఏకంగా స్కోచ్హో అవార్డును సైతం కైవసం చేసుకుంది! శనివారం ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్కోచ్నిర్వాహకుల చేతుల మీదగా జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఈ అవార్డును అందుకున్నారు. తద్వారా యావత్ దేశాన్నీ ‘ బంగారు బాల్యం ‘ ఆకర్షించింది. ప్రతి ఒక్కరికీ చర్చనీయ అంశంగా మారింది.

## కలెక్టర్ మానస పుత్రిక

కలెక్టరుగా ఏ.తమీమ్ అన్సారియా గత ఏడాది జూన్ 27 వ తేదీన బాధ్యతలు చేపట్టారు. భౌగోళికంగా, సామాజికంగా భిన్న పరిస్థితులు ఉన్న జిల్లాపై అవగాహన కోసం జూలై నెలలో ఆమె విస్తృతముగా క్షేత్రస్థాయిలో పర్యటించారు.ఈ క్రమంలో జిల్లాలో ముఖ్యంగా పశ్చిమప్రాంతంలో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతుండడాన్ని గమనించారు. ఇలాంటి బాలికలలో పోషకాహార లోపాన్నీ గుర్తించారు. అదే నెల 27వ తేదీన ఒంగోలులోని బాల సదన్ , శిశుగృహనుకూడా కలెక్టర్ సందర్శించారు. ముద్దులొలికే పాలబుగ్గల చిన్నారులు తల్లిప్రేమకు నోచుకోలేక, తండ్రి ఆదరణ లభించక అనాధలుగా ఉండడాన్ని చూసి చలించిపోయారు. ఒక స్త్రీగా, ఇద్దరు బిడ్డల తల్లిగా ఉన్న ఆమె హృదయం ద్రవించింది !. పసిబిడ్డలను ప్రేమతో ఎత్తుకొని హత్తుకున్నారు. జిల్లా పరిపాలనా అధికారిగా ఉన్న ఆమెకు తన ప్రథమ కర్తవ్యం ఏమిటో బోధపడింది!.బాల్య వివాహాలలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్న ప్రకాశం జిల్లాను ఈ రుగ్మతతోపాటు పోషకాహార లోపం నుంచీ, బాల కార్మిక సమస్యల నుంచీ విడిపించి, ప్రతి బిడ్డ బాల్యం బంగారుమయం చేయాలని తలపోశారు.ఆమె మదిలో మెదిలిన ఈ ఆలోచనకు “బంగారుబాల్యం” అని నామకరణం చేశారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రివర్యులు డా.డోలా బాల వీరాంజనేయ స్వామి వెన్నుతట్టి ప్రోత్సహించారు నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి !. అంతే... వీరిరువురి ప్రత్యక్ష సమక్షంలో ఒంగోలులోని రిమ్స్ ఆడిటోరియంలో ఆగష్టు 29న బంగారుబాల్యం కార్యక్రమాన్ని లాంఛనంగాప్రారంభించారు.జిల్లాకలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

## ఇవీ లక్ష్యాలు..

ఇప్పటికే అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలను సమ్మిళితం చేసి, 18 ఏళ్లలోపు పిల్లల సమగ్ర ఎదుగుదలేలక్ష్యంగా బంగారు బాల్యం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రూపకల్పన చేశారు. జిల్లాలోని పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించి, సాధికారత దిశగా వారిని నడిపించాల్సిన ఆవశ్యకతపై దృష్టి పెట్టారు.ఈ క్రమంలోనే బాల్య వివాహాలకు కారణమవుతున్న వివిధ అంశాలను అన్వేషించి, సామాజికంగానూ,బాధిత బాలిక కుటుంబపరంగానూ ఎదురవుతున్నసమస్యలను ( వల్నరబుల్ కండీషన్స్ ) పరిష్కరించడానికి ప్రతి కేసును సవాలుగా తీసుకోవాలని నిర్ణయించారు. ఇందుకోసం చిన్నారులే కేంద్రంగా ( చైల్డ్ సెంట్రిక్ ) ఉండేలా వివిధ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు వాటిల్లో పిల్లలు కూడా పాల్గొనేలా చేసేలా చర్యలు చేపట్టారు.

వయస్సు వారీగా పిల్లల అవసరాలను గుర్తించి ప్రభుత్వపరంగా వాటిని సమగ్రంగా సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఇళ్లల్లో కాకుండా ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా పర్యవేక్షించి నవజాత శిశువులకు అవసరమైన బర్త్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు మంజూరు చేయటం,సకాలంలో టీకాలు వేసి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఉండడం, పిల్లల్లో పోషకాహార లోపాన్ని సరిదిద్దటం, వయస్సును బట్టి అంగన్వాడీలు,పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు చేరుతున్నారో లేదో నిరంతరం పర్యవేక్షించటం, వాటిల్లో టాయిలెట్లు,హౌఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం, డ్రాప్ అవుట్ పిల్లలు ఉంటే వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, బాల పంచాయతీలు, కిషోర బాలికల క్లబ్బులు ఏర్పాటు చేసి వాటిల్లో వారి అవసరాలపై వారే చర్చించేలా ఏర్పాటు చేయటం బాలలహక్కుల ఉల్లంఘన జరగకుండా చేయడమే లక్ష్యంగా బంగారు బాల్యం కార్యక్రమాన్ని రూపొందించారు.

## ఇలా అమలు..

ఈ లక్ష్యాలను సాధించడానికి గ్రామ,హౌమండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రత్యేకముగా బంగారు బాల్యం కమిటీ లను కలెక్టర్ ఏర్పాటు చేశారు. ప్రతినెలా మొదటి శుక్రవారం గ్రామస్థాయి కమిటీలు, రెండో శుక్రవారం మండల స్థాయి, మూడో శుక్రవారం డివిజన్ స్థాయి, నాలుగో శుక్రవారం జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహిస్తున్నారు. గ్రామ స్థాయి కమిటీలో పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన వి.ఆర్.ఓ, మహిళా సంరక్షణ కార్యదర్శి, సర్పంచ్, వార్డు మెంబర్లు, ఎం.పి.టి.సి, ఆశా/ ఏ.ఎన్.ఎం., అంగన్వాడి, బాలలు / మహిళల సంరక్షణ కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సెర్ప్ లో పనిచేస్తున్న వి.ఓ., పాఠశాల హెడ్ మాస్టర్, స్థానిక పిల్లలు / వారి తల్లిదండ్రులు సభ్యులుగా ఉంటారు. ఇదే తరహాలోమండల, డివిజన్ కమిటీలను కూడా కలెక్టర్ నియమించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేశారు. తాను నడుస్తూ... యంత్రాంగాన్ని నడిపిస్తూ కేవలం కమిటీలు ఏర్పాటు చేయడంతోనే సరిపెట్టకుండా బంగారు బాల్యం లక్ష్యాలను, వాటిని చేరుకోవటానికి చేపట్టాల్సిన చర్యలను ఆయా కమిటీల్లోని సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్వయంగా కలెక్టరే వివరించారు. ఇందుకోసం ప్రత్యేకంగా డివిజన్ స్థాయి అవగాహన మీటింగ్స్ నిర్వహించారు. తాను చేస్తున్న ఈ యజ్ఞంలో సార్డ్స్, యునిసెఫ్, చిల్డ్రన్ బిలీవ్, ఐ.జె.ఎం, ఏ.వీ.ఏ, కే. ఎస్.సీ.ఎఫ్, రిలయన్స్ ఫౌండేషన్, ఐ.టీ.సీ, ఎం.వీ.ఎఫ్, గ్రామాలయ, బచ్పన్ బచావో ఆందోళన్ వంటి స్వచ్ఛంద సంస్థలను కూడా భాగస్వాములు చేసి వాటి సహకారం తీసుకుంటున్నారు. మరోవైపు, గత ఏడాది జరిగిన బాలల వారోత్సవాలను రోజుకొక ఇతివృత్తముతో జిల్లావ్యాప్తంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. అంతేకాదు... వీటి ముగింపు ఉత్సవాలను బంగారు బాల్యం సాధన దిశగా స్వీయ పర్యవేక్షణలో పండుగ వాతావరణంలో ఒంగోలులో ఆమె జరిపించారు.

## వెట్టిచాకిరీపై విజిలెన్స్

వెట్టిచాకిరీ ఏ రూపంలోనూ ఉండకుండా,అసలు బాలలతో ఇలాంటి పనులను ఎంత మాత్రమూ చేయించకుండా చూడటం కోసం కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. 2014లో ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో తొలిసారి ప్రకాశం జిల్లాలోనే అన్సారియా అధ్యక్షతనజిల్లాస్థాయి బాండెడ్ లేబర్ విజిలెన్స్ కమిటీ సమావేశం గత నవంబరులో జరిగింది.! ఇందుకు చర్యలు తీసుకోవటం ద్వారా బాలల హక్కుల పరిరక్షణకు తన ప్రాధాన్యం ఏమిటో ఆమె తేటతెల్లం చేశారు !!. అంత మాత్రమే కాదు... బంగారు బాల్యం కార్యక్రమం క్రింద వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన చర్యలపై నిరంతర పర్యవేక్షణ కోసం కలెక్టరేట్ లో ఒక రిసోర్స్ సెంటరును కూడా తాజాగా ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి సమాచారం ఇక్కడ లభిస్తుంది. ఈ కేంద్రానికి ఇద్దరు నోడల్ ఆఫీసర్లను కూడా కలెక్టర్ నియమించారు. నీతి ఆయోగ్ తోనూ ఈ రిసోర్స్ సెంటరును అనుసంధానం చేశారు.

## ఇంతకీ... ఏమిటీ ఈ స్కోచ్ అవార్డు..

స్కోచ్ అనేది ఒక ప్రైవేట్ స్వతంత్ర సంస్థ. ఈ స్వతంత్ర సంస్థ అందించే పురస్కారాలను ఉన్నత పౌర గౌరవంగా అభిప్రాయ పడతారు. సమాజాభివృద్ధికి ఉపయోగపడేలా నాయకత్వం, పరిపాలన, సేవలు తదితర అంశాలలో వ్యక్తులు,ప్రాజెక్టులు, సంస్థల సామర్థ్యానికి,అవి అమలు చేస్తున్న వినూత్న విధానాలకు ఇుర్తింపుగా ఈ అవార్డును ప్రకటిస్తుంది. అవార్డుకు ఎంపిక చేయటానికి స్కోచ్ లో ప్రత్యేక జ్యూరీ కూడా ఉంటుంది.

## అవార్డు ఎలా దక్కిందంటే..

పరిపాలనాపరంగా జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న బంగారు బాల్యం కార్యక్రమం గురించి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ ఈ సంస్థకు ప్రతిపాదనలు పంపించారు. ఈ కార్యక్రమ నేపథ్యము, లక్ష్యాలు, అమలు చేస్తున్న తీరు, క్రమంగా సాధిస్తున్న పురోగతిని స్కోచ్ సంస్థ ప్రతినిధులకు వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ వివరించారు. కలెక్టర్ ప్రజెంటేషనుతో పాటు పబ్లిక్ ఒపీనియన్, నిపుణుల ఓటింగును కూడా ఈ సంస్థ పరిగణనలోకి తీసుకుని అవార్డుకు ఎంపిక చేసింది. జిల్లాకు ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డు వచ్చేలా ‘ బంగారు బాల్యం ‘కార్యక్రమాన్ని అమలు చేస్తున్న కలెక్టరు ను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డా. డోలా బాల వీరాంజనేయ స్వామి తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.



# పేదల సంక్షేమమే తెదేపా ధ్యేయం : డాక్టర్ మన్నే

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మార్చి29): పేదల సంక్షేమమే ధ్యేయంగా తెదేపా పార్టీ స్థాపించబడిందని, ఆ దిశ గానే 43 సంవత్సరాలుగా పార్టీ నడుస్తుందని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ డాక్టర్ రవీంద్ర పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పార్టీ సృష్టికర్త దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ చరిత్రలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం చరిత్ర సృష్టించింది అన్నారు.గాంధీ పాలనలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించిన ఘనత దివంగత ఎన్టీఆర్ కు మాత్రమే దక్కిందన్నారు. తదనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో పార్టీ దినదిన అభివృద్ధి జరిగిందన్నారు. దివంగత ఎన్టీఆర్ చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని తూచా అమలు చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమే అన్నారు ఆయన అడుగు జాడల్లోనే నడుద్దామని భవిష్యత్తులో ఆయనకు ప్రతి ఒక్కరం తోడ్పాటును అందిద్దామని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయనతోపాటు నాయకులు చేకూరి ఆంజనేయులు, షేక్ జిలాని, వడ్లమూడి లింగయ్య, రమణారెడ్డి, వెంకటరెడ్డి లతోపాటు స్థానిక నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి 29): మండలం లోని దేవరాజుగట్టు గ్రామంలోని మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద పెద్దారవీడు మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు ఫొటోకు పాలాభిషేకం చేసి, తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మెట్టు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 43 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ తెలుగువారి మదిలో శాశ్వత స్థానం పొందిందని, ఎన్ టి ఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ కార్మికుడి కష్టం నుండి వచ్చిన పార్టీ అని గుర్తు చేశారు. చంద్రబాబు తెలుగుదేశం పార్టీని అంతర్జాతీయంగా ఉన్న తెలుగువారి గుర్తింపు ని చాటి చెప్పిన మహానేత అన్నారు. పార్టీకి కార్యకర్తలే వెన్నుముక అని పార్టీ కార్యకర్తల సంక్షేమమే టీడీపీ లక్ష్యమని, తెలుగు దేశం పార్టీలో మనమందరం కుటుంబ సభ్యులమని, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ను 2047 మోడల్ తో అభివృద్ధి ధ్యేయం గా పనిచేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గుమ్మా గంగరాజు,ఎంపీటీసీ దండా వెంకటేశ్వర రెడ్డి,మండల ఉపాధ్యక్షులు పాముల పోలరాజు, తెలుగు యువత అధికార ప్రతినిధి నందిరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఏనుగుల నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు అబ్దుల్లా, బద్వీడు చెర్లోపల్లి సర్పంచ్ ఆకుమళ్ళ శ్రీనివాస రెడ్డి,ఐటీడీపి అన్నెం నాగేశ్వర రెడ్డి, రాగాల ఈశ్వర్, సీనియర్ నాయకులు అన్నెం చిన్న సత్యనారాయణ రెడ్డి, మెట్టు రామిరెడ్డి, ఆనేకాళ్ళ శివా రెడ్డి, ఆనెకాళ్ళ చిన్న రామిరెడ్డి, మెట్టు క్రిష్ణా రెడ్డి, మెట్టు మల్లా రెడ్డి,సయ్యద్ ఖాసీమియా, నులక నాశరహ్మద్, శీలం రామ్మోహన్ రెడ్డి, గూడా యల్లా రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్, కటికల ఆదాము, మోదీషు, ఇమ్మానుయేల్, భూదాల పెద్ద గురవయ్య, తెలుగు దేశం పార్టీ యువ నాయకులు ఆనెకాళ్ళ శ్రీనివాస రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నంది అవార్డు అందుకున్న మన గ్రామీణ వైద్యుడు



డా. పడిదదపు బాలరాజు చౌదరి

అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి 29): ఉగాది ని పురస్కరించుకొని మేఘ హెల్పింగ్ ఫౌండేషన్ పి శిరీష రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ప్రతిభ పురస్కారాలలో భాగంగా మన పెద్దారవీడు మండలంలోని బి.చెర్లోపల్లి సీనియర్ గ్రామీణ వైద్యుడు డా. పడిదదపు బాలరాజు చౌదరి బంగారు నంది అవార్డు, గోల్డ్ మెడల్ అందుకున్నారు. మండలం లోని మేఘ మెడికల్ క్యాంపులు, అన్నదానం లాంటి ఎన్నో పలు సేవ కార్యక్రమాలు గుర్తించి మేఘ హెల్పింగ్ ట్రస్ట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ నటులు బాబు మోహన్, సీనియల్ యాక్టర్ సూర్య, మేఘ హెల్పింగ్ ఫౌండేషన్ చైర్మన్ శిరీష రెడ్డి చేతుల మీదిగా బంగారు నంది అవార్డు, గోల్డ్ మెడల్, శాలువాతో పడిదదపు బాలరాజు చౌదరిని సత్కరించడం జరిగింది.

# వాసవి విద్యానికేతన్ లో ముందస్తు ఉగాది సంబరాలు




అగ్నిన్యూస్, మార్కాపురం(మార్చి29): స్థానిక వాసవి విద్యానికేతన్ నందు ముందస్తు ఉగాది సంబరాలు శనివారం అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమం డైరెక్టర్ ప్రిన్సిపాల్ కే రంగయ్య, ఏ.ఓ కే రంజిత్ కుమార్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదటగా పూజా కార్యక్రమం నిర్వహించి కొత్త పుస్తకాలను దేవుని వద్ద పెట్టి, కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇప్పటికైనా తప్పిదాలను చేసినా వచ్చే నూతన సంవత్సరం విశ్వావసు నామ సంవత్సరంలో కొత్త ఆలోచనలతో నూతన ఉత్సాహంతో మంచి నడవడికతో ముందుకు సాగాలని ఆశిస్తూ షడ్రుచుల సమ్మేళనంగా సమానమైన ఉగాది పచ్చడిని విద్యార్థులకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ రంగయ్య మాట్లాడుతూ యుగానికి ఆరంభం ఉగాది అని పురాణాలు ఆరంభమైన రోజున ఉగాది అని సృష్టికి ఆరంభము ఉగాది అని వివరిస్తూ పండుగనాడు కొత్త బట్టలు ఏ విధంగా అయితే ధరిస్తారో అదే విధంగా నూతన ఆలోచనలతో నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్నిన్యూస్ The Power Of Truth

## గిద్దలూరు సబ్ జైలును తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి



అగ్ని న్యూస్,గిద్దలూరు (మార్చి 29) : పట్టణం లోని సబ్ జైల్ ను ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి శనివారం తనిఖీ చేశారు. విచారణలో ఉన్న ఖైదీలను ఉంచే రూములను, అందులోని సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆహార పదార్థములను మరియు సరుకుల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విచారణలో ఉన్న ఖైదీలతో జైల్ లో అందుతున్న సదుపాయాల గురించి అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు.వారిపై ఉన్న కేసుల వివరములను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ మానవ విలువలను కాపాడు కోవాలి అన్నారు. కేసుల నుండి బయటకు వచ్చిన వారు క్రమశిక్షణతో మెలగాలన్నారు.స్వతహాగా న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి, వారి కేసులను వాదించటాని ఉచితంగా లాయర్ ను న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా పొందవచ్చు అని అన్నారు. వారికి అరెస్టు, బెయిల్ మరియు ఉచిత న్యాయ సహాయం గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంఛార్జి సెక్రటరీ యస్.హేమలత మరియు గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ ఏ. ఓంకార్, సబ్ జైల్ సూపరిండెంట్ యు .లింగారెడ్డి, న్యాయవాది ఎం.పిచ్చయ్య , ఎం.ఎ.రైడర్ బాబు ,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు, సబ్ జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## పి యం అజయ్ ఉన్నతి రుణాల చెక్కులను పంపిణీ చేసిన ఎరిక్షన్ బాబు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మార్చి29): పట్టణంలోని వెలుగు కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు లబ్ధిదారులకు పి యం అజయ్ ఉన్నతి రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... మహిళలు స్వయం ఉపాధి, స్వయంగా వ్యాపారాలతో ఉన్నత స్థాయికి ఎదగాలానే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సబ్సిడీ రుణాలను అందజేస్తున్నామని, తద్వారా మహిళలలో ఆత్మ స్థైర్యాన్ని నిపడమే కూటమి లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో వెలుగు అధికారులు, కూటమి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఆటోను ఢీకొట్టిన కారు - నలుగురికీ గాయాలు

అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి29): దరిమడుగు గ్రామం జార్జి కాలేజీ ప్రధాన రహదారిపై ఆటోను కారు ఢీకొన్న ఘటనలో ఆటో బోల్తా పడి నలుగురికి గాయాలు గాయాలయ్యాయి. వారిని స్థానికులు వెంటనే 108 వాహనం ద్వారా మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించారు. పెద్దారవీడు మండలం వైడిపాడు నుండి మార్కాపురం వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

## ఘనంగా రాక్ వెల్ స్కూల్ లో పిపి 2 విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుక







అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 29): స్థానిక రాక్ వెల్ స్కూల్ లో పిపి 2 విద్యార్థులకు ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ అధ్యక్షత గ్రాడ్యుయేషన్ వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అకడమిక్ అభ్యాస పురోగతిని ప్రదర్శించే ప్రత్యేక ప్రదర్శనను కూడా ఏర్పాటు చేశారు. విద్యార్థులు సృజనాత్మకత అకడమిక్ నైపుణ్యాలు ప్రవేశపెట్టిన ప్రాజెక్టులు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం ఎంఈఓ 2 శార్వాణి హాజరై విద్యార్థులకు ఆశీస్సులు అందజేసి మాట్లాడుతూ రాక్ వెల్ స్కూల్ లో పిల్లలకు వినూత్నమైన చర్యల ఆధారిత బోధనను అందించడం అభినందనీయమని తెలిపారు. అదనంగా స్కూలు లో ఏర్పాటు చేసిన మ్యాజిక్ ల్యాబ్ తొలి స్టీమ్ ల్యాబ్ గురించి ప్రస్తావిస్తూ ఇవి విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు మేలైన వేదికలు అవుతాయని అన్నారు. గ్రాడ్యుయేట్స్ గా ప్రమోట్ అవుతున్న పిపి2 విద్యార్థులను ఆమె అభినందించారు. కార్యక్రమానికి గౌరవ అతిధులుగా స్కూల్ డైరెక్టర్ వెన్న నాగార్జున రెడ్డి హాజరై విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తు కోసం ప్రేరణాత్మక సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, స్కిట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. వారు అధ్యాపకుల శ్రమ నిబద్ధతను ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన స్కూల్ టీచర్లు, సిబ్బంది, నిర్వాహకులు ప్రశంసనీయమైన సేవలు అందించారు.చివరగా పట్టభద్రులైన విద్యార్థులకు పాఠశాల తరపున సర్టిఫికెట్లు శుభాకాంక్షలు అందజేశారు ఈ కార్యక్రమం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో తల్లిదండ్రుల మనసులను గెలుచుకోవడంలో విజయవంతమైంది.

## కార్యకర్తల కృషి తోనే పార్టీ కి వైభవం - కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్




అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి29):పట్టణంలో ని 33 వ వార్డు లో శనివారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నాలి కొండయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త తన శక్తిమేర తెలుగుదేశం పార్టీ కోసం పని చేయాలని పార్టీ అభివృద్ధి కోసం నాయకులు తోడ్పాటు అందించాలని వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో వార్డులో విజయం సాధించాలని దానికి ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని కోరారు. వార్డులో 60 ఓట్లకు ఒక కుటుంబ సాధికార సభ్యలను ఏర్పాటు చేసి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ బలోపేత్నానికి కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అల్లూరు. పోలేరమ్మ గుడి వైస్ చైర్మన్ పిక్కిలి రామాంజనేయులు, మాజీ కౌన్సిలర్ చలువాది వెంకటేశ్వర్లు, బాదరయ్య, చౌదరి వెంకటేశ్వర్లు, మౌలాలి, వెంకటయ్య, సుబ్బారెడ్డి,నాయక్, అల్లూరయ్య, జగన్మోహన్ రెడ్డి లు పాల్గొన్నారు.

## శ్రీశైలం యాత్రికుల అన్నదాన సదుపాయం ఏర్పాట్ల పరిశీలన



అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి29):ఉగాది పండుగ పురస్కరించుకొని శ్రీశైలం యాత్ర ముగించుకొని తిరుగు ప్రయాణమయ్యే కన్నడ, ఇతర భక్తులకు మార్కాపురం రైల్వే స్టేషన్ లో భారీ ఎత్తున భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.శనివారం ఈ సదుపాయాలకు సంబంధించిన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ నారాయణరావు,అన్నదాన సేవా సంఘం సభ్యులు పరిశీలించారు.



## ప్రత్యేక అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చిన ముద్దసానమ్మ తల్లి

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 29) : మండలం లోని జమ్మనపల్లి సమీపంలో ముద్దసానమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. శనివారం అమ్మవారి కి ప్రత్యేక అలంకరణ చేశారు. అభిషేకాలు, పూజలు నిర్వహించారు.మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నిమ్మకాయ దండలతో అమ్మవారికి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

# ఘనంగా టిడిపి 43 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

### - జిల్లా అధ్యక్షుడు నూకసాని తో కలిసి పాల్గొన్న అధికార ప్రతినిధి శాసనాల

### - ఎంపీ మాగుంట కు పరామర్శ





అగ్ని న్యూస్,ఒంగోలు (మార్చి 29) : అట్టడుగు వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ 43 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ ఆధ్వర్యంలో శనివారం ఒంగోలు లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పార్టీ నేతలు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పార్టీ ఆవిర్భావం నుండి అదే పార్టీలో నేటికి కొనసాగుతున్న పార్టీ రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రావ వారావు ఆధ్వర్యంలో 43 సంవత్సరాలు క్రితం పార్టీని స్థాపించడం జరిగిందని అన్నారు. నాటి నుండి నేటి వరకు అదే పార్టీలో నేను కొనసాగడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. తెలుగు వారికి అంతర్జాతీయంగా ప్రత్యేకమైన గుర్తింపు, గౌరవం తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తి స్వర్గీయ ఎన్టీ రామారావు కాగా, అలాగే పరిపాలన దక్షితలో విశ్వవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న గొప్ప వ్యక్తి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఎన్టీ రామారావు మొదట్లో ముఖ్యమంత్రి కాగానే రాష్ట్రంలో పరిపాలన రంగంలో అనేక వినూత్న సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు.అందులో భాగంగానే తెలంగాణ లో పటేల్, కోస్తా ఆంధ్రలో కరణం వ్యవస్థలను రద్దుచేసి మండల ప్రజా పరిషత్ వ్యవస్థను తీసుకుని రావడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే పేదలకు కేజీ ఒక రూపాయకే బియ్యం అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీ రామారావు అని అన్నారు.
టిడిపి ప్రాంతీయ పార్టీ అయినప్పటికీ జాతీయ భావాలతో దేశ రాజకీయాలలో అనేక దఫాలుగా చక్రం తిప్పి దేశ ప్రజల ఆదారాభిమానాలను చూరగోన్నదని శాసనాల అన్నారు.టిడిపి కి చెందిన బాలయోగి (దళితుడిని) లోక్ సభ స్పీకర్ గా, అలాగే ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ అబ్దుల్ కలాం ను రాష్ట్రపతి పదవికి ఎంపిక చేయడంలో టీడీపీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు.అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం ప్రజలను కోరారు.

## మాగుంటకు పరామర్శ

అనారోగ్యానికి గురై ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకుని తొలిసారిగా ఒంగోలు వచ్చిన పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డిని శనివారం ఆయన నివాసంలో శాసనాల మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంపీ మాగుంట పూర్తిగా ఆయురారోగ్యాలతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని టిడిపి పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం ఆకాంక్షించారు.

# తర్లుపాడు లో టిడిపి జెండా ను ఆవిష్కరించిన కందుల రోహిత్ రెడ్డి



అగ్ని న్యూస్,తర్లుపాడు(మార్చి29):మండలంలోని అన్ని గ్రామాలలో టిడిపి పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిచారు.తర్లుపాడు బస్టాండ్ సెంటర్ లో టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం నియోజకవర్గ యువ నాయకులు కందుల రోహిత్ రెడ్డి విచ్చేసి తెలుగువారి కీర్తిని పెంచిన బడుగు బలహీన వర్గాల కోసం పాటు పడిన మహనీయుడు స్వర్గీయ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను కందుల రోహిత్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. మిర్జపేట గ్రామం లో నరసింహ, పెసల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో టిడిపి సీనియర్ నాయకులు ఈర్ల వెంకటయ్య, కాళంగి శ్రీనివాసులు,టిడిపి యూత్ అధ్యక్షులు మేకల వెంకట్,ఎస్ యం సి చైర్మన్ వెన్నా రాజారామ్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య,జనసేన నాయకులు కొండెబోయిన సునీల్, గంజారపల్లి మహేష్, బాలరాజు,టిడిపి నాయకులు ఈర్ల పెద్ద కాశయ్య, షేక్ అఫ్రోజ్,గోసు వెంకటేశ్వర్లు, షేక్ ఖాసీంవలి, ఈర్ల శ్రీను, జాన్ బనియన్, వనపర్తి నాగేంద్ర,దాసు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి




అగ్ని న్యూస్,తర్లుపాడు (మార్చి 29) : మండలం లోని తుమ్మల చెరువు గ్రామానికి చెందిన పఠాన్ మదార్ వలి (39) తండ్రి మదార్ వలి అనే వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డారు.మందు తాగారని తెలుసుకున్న కుటుంబ సభ్యులు మార్కాపురం ఆసుపత్రికి తీసుకెళ్లగా సీరియస్ అవడం తో ఒంగోలు తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు.మృతుడికి ఒక బాబు,ఒక పాప ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తర్లుపాడు ఎస్ ఐ బి బ్రహ్మనాయుడు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# పశువుల సంరక్షణకు యుద్ధం చేసిన ధీశాలి కాటమరాజు

## - ఉగాది ఉత్సవాలకు ముస్తాబైన కాటమరాజు దేవాలయం

## - నల్లమల అడవుల్లో కొలువై ఉన్న యాదవుల కుల దైవం







(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

పశువుల సంరక్షణకు యుద్ధం చేసిన ధీశాలి కాటమరాజు. పూర్వం పశువులే సంపద. పాడి పరిశ్రమ అందరికీ కూడు పెట్టేది. పశువుల సంరక్షణకు అలనాటి రాజులు ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసేవారని పురాణాలు, ఇతిహాసాలు చెబుతున్నాయి. మహాభారతం లో దక్షిణ గోగ్రామ యాత్ర పేరుతో పశు సంపద కాపాడేందుకు సాక్షాత్తు దేవతలే ఆయుధాలు చేపట్టారు. ఇక నేటి యుగంలో గో సంతతిని వృద్ధి చేయడం, గోవులను కాపాడడం గొళ్ళల ప్రధాన వృత్తి గా ఉండేది. యాదవ సంతతికి చెందిన కాటమరాజు గోవులను కాపాడడం కోసం యుద్ధం చేసిన వైనం తెలిసిందే. ఆ కాటవ ంరాజు, ప్రస్తుతం పెద్దారవీడు మండలం గుండంచర్ల వద్ద కొలువై ఉండి పశు సంపద కాపాడారు. అప్పటి నుంచి యాదవులు కాటమరాజు ను తమ ఇలవేల్పు గా భావిస్తూ ఉగాది ముందురోజు ఉత్సవాలు చేస్తారు.

కాటమరాజు స్వామికి ప్రతి ఏడాది ఉగాది పర్వదినం ముందు రోజున తిరునాళ్ళ అత్యంత వైభవంగా నిర్వహించడం, భక్తు సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది. పెద్దారవీడు మండలం గుండంచర్ల గ్రామ శివారులో ఉన్న కాటమరాజు దేవస్థానానికి భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు తీర్చుకోవడం ఆయన పట్ల వారికున్న విశ్వాసానికి నిదర్శనం. ఉత్సవాలలో భాగంగా స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, బొల్లావుల ఊరేగింపులు ఉంటాయి. భక్తులను అలరించి, ఆకర్షించేందుకు అన్నీ పార్టీల నాయకులు విద్యుత) ప్రభలను ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.



## ఇదీ కాటమరాజు చరిత్ర..!

కనిగిరి ప్రాంతానికి సామంత రాజుగా ఉన్న కాటమరాజు కు ముఖ్యమైన ఆదాయ వనరు పశు సంపద. నీటి వనరుల లభ్యత కు కర నీవు ఏర్పడటంతో నెల్లూరు పరిసరాలకు పంపేందుకు అక్కడి సామంతరాజు మనుమసిద్ధి తో ఒప్పందం చేసుకున్నాడు. అలా వేళ్లిన పశువులు గడ్డి మేస్తుండగా చిలుకలు పెద్ద పెద్దగా అరవడంతో పశువులు బెదిరిపోయాయి. దీంతో పశువుల కాపరి చిలుకలను చంపేశాడు. అలా మరణించిన చిలుకల్లో నల్లసిద్ధి బార్య కుందూదేవి పెంపుడు చిలుక కూడా ఉంది. దీంతో ఆగ్రహానికి గురైన కుందూదేవి కాటమరాజుకు చెందిన పశుసంపదను చంపేయించింది. కాటమరాజు నష్ట పరిహారం చెల్లించాలని కబురు పంపుతాడు.అది ఇష్టంలేని నల్లసిద్ధి యుద్ధానికి కాలుదువ్వుతాడు. దీంతో తాను కృష్ణావతారంగా భావించే బొల్లావును పూజించి కాటమరాజు యుద్ధానికి బయలుదేరుతాడు. ఆ యుద్ధం జరుగుతున్న సమయంలో నల్లమల అటవీప్రాంతంలో కాటమరాజు ఆశ్రమం ఏర్పాటు చేసుకున్నాడు. ఇదే వృత్తాంతంగా ప్రస్తుతం పెద్దారవీడు మండలం గుండంచర్ల శివారులో వెలసిన దే కాటమరాజు దేవస్థానము.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)